

# నవభూమి వరంగల్

అనుబంధం

21 ఫిబ్రవరి,2025 శుక్రవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


## జిల్లాలో మాదక ద్రవ్యాలను

# నియంత్రించాలి

- మాదక ద్రవ్యాల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి
- జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టే దిశగా దృష్టి సారించాలి
- గంజాయి ఒక సామాజికదురాచారం
- జిల్లాకలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్





**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 20, నవభూమి:** జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి లోని కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్, స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మాచారీ లతో కలిసి సంబంధింత అధికారులతో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ (ఎన్‌కార్డ్)సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నివారణకు పోలీసశాఖ కృషి చేస్తోందని, వాటికి ఇతర శాఖలన్నీ సహకారం అందించాలన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టే దిశగా దృష్టి సారించాలని, గంజాయి ఒక సామాజిక దురాచారంగా తయారైందన్నారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని అన్నారు. సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు, వీటిపై అవగాహనా కల్పించేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని, పాఠశాల విద్యార్థులకు ప్రార్థన సమయాలలో పలు సందేశాలతో అవగాహన కల్పించాలని, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతీ పట్టణ మండల, గ్రామ స్థాయిలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం కలిసి మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకించి గంజాయి వివిధ మార్గాల ద్వారా రవాణాలో ఉందని, వాటిపై పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు నిఘా పెట్టి నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ఇతర శాఖలనుండి కూడా సహకారం అందించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా, ఉత్పత్తి చేయడం చట్టవ్యతిరేకమైన చర్య అని, జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఈ మాదకద్రవ్యాల సరఫరా ఎక్కువగా ఉన్నదని అటువంటి ప్రాంతాల్లో పోలీసు శాఖ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని, ఇట్టి చర్యలకు పాల్పడిన వారు కఠినంగా శిక్షించ బడుతారని తెలిపారు. ప్రజలు ముఖ్యంగా యువతీ, యువకులు ఈ మాదకద్రవ్యాల బానిసై తమ ఉన్నత భవిష్యత్తును నాశనం చేసుకోరాదని కోరారు. గంజాయికి బానిసైన వారి కోసం మెడికల్ విభాగం ఆధ్వర్యంలో డీఅడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి వినయోగం ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతీ పాఠశాలలో,కాలేజీల్లో మాదక ద్రవ్యాలపై యువతకు అవగాహన పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవో లు కృష్ణవేణి, గణేష్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, జిల్లా టి.బి. కంట్రోల్ అధికారి డాక్టర్ వెంకట్రాములు, ట్రైబల్ వేల్ఫేర్ డి.డి దేశీరాం, డి.ఐ.ఈ.ఓ మాదార్ ,బి.సి డెవేలప్మెంట్ అధికారి నరసింహస్వామి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ లీల, విద్యశాఖ అధికారి శ్రీరాములు సి. సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు

# చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ టౌన్,నవభూమి:** రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి ఏర్పకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి ఎంపీఓ, ఎం.పి.డి.ఓ లు మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న వేసవిలో నీటి ఎద్దడి నెలకొన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందుకుగాను సమస్యాత్మక ప్రాంతాల్లో పైప్ లైన్లు మరమ్మత్తులు చేయించి నీటి ఎద్దడిని నివారించాలన్నారు. వేసవి కాలంలో నీటి సరఫరాలో సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. లీకేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిపై దృష్టి పెట్టి ఎక్కడ కూడా త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో అధికారులు సమన్వయంతో పనిచేసి రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి పంపులు, మోటర్లు, వాల్స్ లు పైపులకు సంబంధించి మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలను నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ పురుషోత్తం, డి.పి.ఓ హరిప్రసాద్, మిషన్ భగీరథ ఈ.ఈ కృష్ణారెడ్డి, ఎం.పి.ఓ, ఎం.పి.డి.ఓ లు, వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నిక్మా హెల్త్ కేర్ సెంటర్ తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల





**మహబూబాబాద్‌టౌన్,-నవభూమి:** డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళీధర్ ఆదేశాల మేరకు గురువారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల మహబూబాబాద్‌లోని నిక్మా హెల్త్ కేర్ సెంటర్ (వెంకటేశ్వర నర్సింగ్ హెూమ్) ను తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా హాస్పిటల్ రికార్డులను పరిశీలించి, ఇన్ పేషెంట్స్, ఔట్ పేషెంట్స్ వివరాలు, వారికి అందజేస్తున్న సేవలు, ల్యాబ్ పరీక్షల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కె.వి. రాజు, గీత పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఫ్రీ బస్సుకు డబ్బులు తీసుకుంటున్న కండక్టర్:

**మహాముత్తారం ఫిబ్రవరి20 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి టిజిఎస్‌ఆర్టిసి డిపో మేనేజర్ ఆధ్వర్యంలో నడుస్తున్న బస్సు నంబర్ AP 36 Z, 0141 గల బస్సు ఉదయం 7 గంటలకు భూపాలపల్లి నుండి ఆజాంనగర్ – కిష్టారావుపేట వెళ్తుంటే కమలపూర్ స్టేజి వద్ద మహాముత్తారం మండలం మహాభూబ్ పల్లి గ్రామానికి చెందిన తోట మాధురి అనే అమ్మాయి బస్సు ఎక్కి నాగారంలో దిగాలని ఆధార్ కార్డ్ ఇస్తే ఇది పనిచేయదని, బలవంతంగా బస్సు నుండి అందరు చూస్తుంటే దిగమని కిందకు నెట్టాడం జరిగింది. బస్సులోని వారు చెప్పిన వినకుండా, కండక్టర్ ఫోన్ పేలో డబ్బులు కొట్టించుకున్నారు. ఫ్రీ బస్సులో కూడా ప్రజలను మోసం చేస్తున్న కండక్టర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఈ విషయంపై తక్షణమే డిపో మేనేజర్‌కు తెలుపగా వారు అడిగిన సమాచారం అంతా పంపించాము. వారి నుండి ఏలాంటి స్పందన రాలేదు, ఫోన్ చేసిన కూడా లిఫ్ట్ చేయడం లేదు, తక్షణమే కండక్టర్‌ను విధుల నుండి తొలగించాలని, కండక్టర్ను తొలగించని యెడల ఆర్టీసీ డిపో మేనేజర్‌పైన జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేస్తామని బాధితురాలు తెలిపారు.




## తొర్రూరు ప్రాంత సమస్యలపై

# పాలకులు నిర్లక్ష్యం విడనాడాలి

◆ **వామపక్ష పార్టీల నాయకులు**




**తొర్రూరు, నవభూమి :** తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం విడనాడాలని దశల వారి ఆందోళనలో భాగంగా తొర్రూరులో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తొర్రూరు ప్రాంత సమస్యల పై కరపత్రాన్ని వామపక్ష పార్టీల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ లు మాట్లాడుతూ తొర్రూరులో మంజూరైన వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ విద్యుత్ స్తంభాలు తొలగించాలని, రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటంతో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులపై ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తొర్రూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్, ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు, రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. పై డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 22న తొర్రూర్ ఆర్డీవో కార్యాలయం ముందు తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి. యాకూబ్, సిపిఐ తొర్రూర్ మండల నాయకులు గణపురం లక్ష్మణ్ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్ , వీరన్న, జమ్మల శ్రీను, మార్క సాంబయ్య, తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, వెంకన్నతోపాటు మహేందర్, మురళి బాలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేసే వరకు పోరాటం




**వరంగల్ నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు పోరాటాలు ఉధృతం చేస్తామని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకుడు బండి కోటేశ్వరరావు అన్నారు. ఇవాళ హైదరాబాద్‌లో జరగనున్న బహిరంగ సభ ర్యాలీలో పాల్గొనేందుకు ఖిలా వరంగల్ పడమరకోట నుంచి పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలతోపాటు హామీలను అమలు చేసేంతవరకు విడతలవారీగా విభిన్న రూపాలలో నిరసనలు, ఆందోళనలు చేపడతామన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛపై వాగ్దానం చేసిన సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన వారిపై కుట్రపూరిత కేసులు పెడుతున్నారని విమర్శించారు. అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ, రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు వెళ్లిన వారిలో నాయకులు రాచర్ల బాలరాజు, హరిబాబు, ఇనుముల కృష్ణ, మర్రి మహేష్, మైదం సంజీవ, సుద్దాల వీరయ్య, ప్రభాకర్ రాజు తదితరులు ఉన్నారు.

# రోజూ అవే తిప్పలు..పోలీసుల పహారాలో యూరియా పంపిణీ

**నర్సింహులపేట, నవభూమి:** మహబూబాబాద్ జిల్లాలో యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. యాసంగిలో సాగు చేసిన వరి, మొక్కజొన్న, మిరుప పంటలకు యూరియా వేసేందుకు బస్తాలు దొరకకపోవడంతో 10 రోజులుగా అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో యూరియా కోసం నర్సింహులపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రానికి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో పోలీసుల పహారాలో అధికారులు యూరియాను పంపిణీ చేస్తున్నారు. క్యూ లైన్‌లో ఉన్న రైతులకు పోలీసులే కూపన్లు అందిస్తున్నారు. కాగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మందు బస్తాలకు వచ్చిన కష్టం మళ్లీ వచ్చిందంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సహకార కేంద్రానికి 444 యూరియా బస్తాలు వచ్చాయని అధికారులు వెల్లడించారు. అయితే రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావచ్చారని, అందరికీ సరిపోకపోవడంతో రైతుకు రెండు నుంచి నాలుగు బస్తాలు మాత్రమే ఇస్తున్నామన్నారు. ఎక్కువ మొత్తంలో వరి మొక్కజొన్న సాగుచేసిన వారికి అవి ఎలా సరిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 22 గ్రామాల్లో బావులు, చెరువులు, వాగను నమ్ముకుని వరి పంట 5,215 ఎకరాలు, మొక్కజొన్న 8 వేల ఎకరాల్లో సాగు చేశారు. పంటలకు సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరి నాటు వేసి నెలరోజులైనా ఒక్కసారి కూడా యూరియా వేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సహకార సంఘాల్లో లైన్‌లో ఉన్నవారికి కాకుండా పైరవీకారులకు పెద్ద ఎత్తున యూరియా బస్తాలు ఇస్తున్నారని సిబ్బందితో గొడవ దిగుతున్నారు.



# డిగ్రీ కళాశాలలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



**తొర్రూరు, నవభూమి:** ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతిని పురస్కరించుకుని తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం బంజారా అధ్యాపకుల ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బి.రాములు సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యాపకురాలు పార్వతి మాట్లాడుతూ సేవాలాల్ జీవిత చరిత్రను తెలియజేశారు.నేటి తరం యువత సేవలాల్ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వాల్య లూనావత్,రవీందర్ రెడ్డి,సునీల్, శాంతి కుమార్, సుజాత, విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్

**కాటారం,ఫిబ్రవరి 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో గురువారం రోజున మంథని నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ పలు శుభ కార్య క్రమాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశాడు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని బిఎల్ఎం ఫంక్షన్ హాల్ లో జరిగిన పోటు తిరుపతి రెడ్డి కుమారుడు ఆదర్శ్ రెడ్డి – కవిత రెడ్డి ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశాడు.అలాగే కాటారం మండలం మద్దులపెల్లి గ్రామంలో కాలనేని లక్ష్మీ – వెంకటస్వామి ల పుత్రిక అక్షిత కు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశాడు.ఈ కార్యక్రమంలో కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జోడు శ్రీనివాస్,యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్,మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కొండగొర్ల వెంకటస్వామి,ముల్కలపల్లి శ్రీ లక్మి, జక్కు శ్రావణ్ కుమార్,మేడిగడ్డ దుర్గారావు,తైనేని సతీష్,జాడి శ్రీశైలం,అడేపు రమేష్,తూటి మనోహర్,వంశీ,రత్న రమేష్ రెడ్డి,గాజుల విక్రమ్ పటేల్,బండం లక్ష్మారెడ్డి,వావిల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వ ఇంటర్న్ షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం




**మహబూబాబాద్‌టౌన్, నవభూమి:** అర్హులైన విద్యార్థులకు నెలవారీ భత్యంతో ఇంటర్న్ షిప్ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రెండో దశ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 21 నుండి 24 ఏళ్ల లోపు వయస్సు గల అభ్యర్థులు మార్చి 11లోపు **pminternship.mca.gov.in** వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టి.ఐ, పాలిటెక్నిక్ డిప్లొమా, డిగ్రీ పూర్తిచేసిన వారు అర్హులు. అభ్యర్థుల కుటుంబ ఆదాయం రూ. 8 లక్షల లోపు ఉండాలి. కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగిగా ఉండకూడదు. ఎంపికైన విద్యార్థులకు 12 నెలల పాటు శిక్షణ ఉంటుంది. నెలకు రూ. 5,000 భత్యం, అదనంగా ఒక్కసారి రూ. 6,000 ఆర్థిక సాయం అందజేస్తారు. కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుంది.ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమల శాఖ డైరెక్టర్ మల్సూర్ సూచించారు. ఇతర వివరాలకు టోల్‌ఫ్రీ నెంబర్ 1800 11 6090 లేదా %జూఎఱఅ్‌వతీఅంష్ట్రఱజూ.ఎఝ.స్త్రశీఙ.ఱఅ% వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణపై దృష్టి సారించాలి : కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, నవభూమి:** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం కలెక్టర్ తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ సీ సంధ్యారాణి, డీసీపీ రవీందర్‌తో కలిసి మాదక ద్రవ్యాల నియంత్రణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అవగాహన కల్పించడం వల్ల యువతలో చైతన్యం కలగడంతోపాటు సమాజంలో మార్పును తీసుకురావచ్చన్నారు. అనంతరం విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు గురించి, ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలను పోలీసు, ఎక్సైజ్ టీఎస్ న్యాబ్, అటవీ, జీఆర్పీ పోలీసులను అడిగి తెలుసుకున్నారు.డీసీపీ రవీందర్ మాట్లాడుతూ.. ప్రతి నెల నార్కోటిక్ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపడుతూ మాదక ద్రవ్యాలు ఏ రూపంలో ఉన్న వదిలి పెట్టడం లేదన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, లేదా రవాణా జరుగుతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100కు సమాచారం చేరవేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచి విచారణ చేపట్టి నిర్వహకులపై చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో డీఆర్వో విజయలక్ష్మి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చందర్, ఎఫ్ఆర్‌వో సందీప్, నార్కోటిక్స్ డిఎస్పీ సైదులు, డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ అరవింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న



**శ్రీరంగాపూర్– నవభూమి ఫిబ్రవరి 20:** గురువారం మండల కేంద్రంలోగల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారి ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులు %ఎ% సాయమ్మ %ష/శీ% నరసింహకి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న గారి చేతులమీదుగా అందజేయడం జరిగింది.సీఎంఆర్ ఎఫ్ చెక్కుల లబ్ధిదారులు మాట్లాడుతూ మేఘా రెడ్డి నియోజకవర్గ ప్రజలను తన సొంత కుటుంబ సభ్యులలాగా భావించి ప్రతి ఒక్కరి కష్టంలో పాలుపంచుకుంటూ... వారికి సహకరిస్తూ పేదింటి పెద్దకొడుకు లాగా పనిచేస్తున్నాడని వారు మాట్లాడడం జరిగింది.అలాగే ఇందుకు సహకరించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోట రవికుమార్, మద్దిలేటి, జె రాముడు, మరియు పోచమ్మ గడ్డ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు దాటుతున్న మహిళను ఢీకొట్టిన స్కార్పియో: అక్కడికక్కడే మృతి చెందిన బాపనపల్లి తిరుపతమ్మ



**పెబ్బేరు నవభూమి ఫిబ్రవరి 20:** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది రంగాపురం గ్రామానికి చెందిన బాపనపల్లి తిరుపతమ్మ భర్త బాల వెంకటయ్య వయసు 50 కులం ఎస్సీ బుధవారం రోజున ఫుల్గర్ చర్ల గ్రామంలో వారి బంధువులు శివ మాల వేయడంతో ఇరుముడి కార్యక్రమానికి వెళ్లి గురువారం నాడు తిరిగి రంగపురం గ్రామానికి వెళ్తున్న క్రమంలో రంగాపురం గ్రామంలో బస్సు దిగి రోడ్డు దాటుతుండగా ఎర్రవల్లి నుంచి వస్తున్న స్కార్పియో వాహనం %ు+%08 6813 అతివేగంగా వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.

# ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ

**మహాముత్తారం ఫిబ్రవరి20 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లింగమల్ల శంకరయ్య కాళేశ్వరం జోనల్ పరిధిలో మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు అవసరమైన వారికి ఉచితంగా పంపిణీ చేస్తామని తెలియజేశారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, వివిధ మండలాల్లో ఆసక్తి కలిగిన యువకులకు మరియు వివిధ రంగాల ఉద్యోగస్తులకు, సంఘ నాయకులకు ప్రతి ఒక్కరికి మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు ఉచితంగా అందిస్తామని ఆసక్తి ఉన్నవారు తమను సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాల కొరకు 9573849622 నెంబర్ను సంప్రదించాలని వారు తెలియజేశారు.

